# పాశమైలారం సిగాచీ పేలుడు ఘోరం – 39 మంది మృతి

విచారణ ప్రారంభం:
ప్రమాదంపై ప్రభుత్వ స్థాయి విచారణకు ఆదేశించబడింది. ఐదు మంది అధికారులు కలసిన ప్రత్యేక కమిటీని రాష్ట్ర పరిశ్రమల శాఖ నియమించింది. పరిశ్రమ నిర్వాహకుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ తెలిపారు.

# దేశవ్యాప్తంగా విషాదం







తెలంగాణ బ్యూరో, (డైలీ రిపోర్ట్) జులై 1;

తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ ఫార్మాస్యూటికల్ కంపెనీలో సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఘోర రసాయన పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 39 మంది కార్మికులు దుర్మరణం చెందగా, మరో 30 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.పేలుడు సమయంలో యూనిట్‌లో సుమారు 120 మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ ఉత్పత్తి కోసం ఉపయోగించే స్ప్రే డ్రయర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపమే ఈ పేలుడికి కారణంగా భావిస్తున్నారు. పేలుడు అనంతరం మంటలు విస్తరించడంతో చాలామంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. శవాలు పూర్తిగా కాలిపోయినందున గుర్తింపు కష్టంగా మారింది. డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ప్రతి మృతుడి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి ఉచిత వైద్యం, అవసరమైతే రూడు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు.ప్రధాని నరేంద్ర మోదీ కూడా ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం కేంద్ర ప్రభుత్వం తరపున ప్రకటించారు.



పరిశ్రమ భవిష్యత్తు ప్రశ్నార్థకం:
ఈ ఘటనతో పరిశ్రమపై తీవ్ర విమర్శలు వచ్చాయి. గతంలోనూ సిగాచీ ఇండస్ట్రీస్‌లో భద్రతా లోపాలపై ఆందోళన వ్యక్తమైందని కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం నేపథ్యంలో పరిశ్రమను తాత్కాలికంగా మూసివేసే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర స్పందనను రేపింది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టంగా పాటించాలన్న డిమాండ్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.